రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ధర్మారం గురుకుల విద్యార్థినుల ఎంపిక

విద్యార్థినులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ మాధవీలత, ఉపాధ్యాయులు

డిచ్‌పల్లి, డిసెంబర్ 2 : మండలంలోని ధర్మారంలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక య్యారు. పదో తరగతి చదువుతున్న దీప, మహిత, సంహిత, నేహా ఆర్మూర్‌లోని జడ్పీహెచ్ఎస్‌లో ఈ నెల 7 నుంచి 9 వరకు నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు జిల్లా తరఫున ఆడనున్నారు. విద్యార్థినులతో పాటు కళాశాల పీడీ నీరజ, పీఈటీ స్వప్నను ప్రిన్సిపాల్ మాధవీలత సోమ వారం అభినందించారు.

మానవతా సదన్‌లో దుప్పట్ల పంపిణీ

డిచ్‌పల్లి, డిసెంబర్ 2 : మండల కేంద్రంలోని మానవతా సదన్‌లోని పిల్ల లకు జిల్లా కేంద్రంలోని ప్రతిభ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు ప్రతిభ, మోతీలాల్ జాదవ్ దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు పిల్లలతో మాట్లాడుతూ ఉన్నత విద్య కోసం సహాయ, సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఇష్టంతో కష్టపడి చదవాలని సూచించారు. కార్యక్రమంలో కేర్‌టేకర్ అందె రమేశ్, అకౌంటెంట్ సంధ్యారాణి, మంజుల, సంధ్య, గంగామణి, అజయ్ పాల్గొన్నారు.

ధాత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

రుద్రూర్, డిసెంబర్ 2 : రుద్రూర్, బోధన్ మండలాల్లోని ఆలయాలు, బస్టాండ్ వద్ద, ఆరుబయట నివసిస్తూ చలి తీవ్రతతో బాధపడుతున్న వృద్ధు లకు ధాత్రి ఫౌండేషన్ (రుద్రూర్) ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి దుప్ప ట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ధాత్రి ఫౌండేషన్ సభ్యులు మధు, ప్రశాంత్ గౌడ్ తదితరులు ఉన్నారు.

యోగా ద్వారా వైకల్యాన్ని జయించవచ్చు

రుద్రూర్, డిసెంబర్ 2: యోగా ద్వారా వైకల్యాన్ని జయించవచ్చని రుద్రూర్‌కు చెందిన యోగా మాస్టర్ డాక్టర్ విశ్వనాథ్‌మహాజన్ తెలిపారు. దివ్యాంగుల సేవనే విశ్వమానవ సేవ అని పేర్కొన్నారు. డిసెంబర్ 3న ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నేపథ్యంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దివ్యాంగుల్లో లోపాన్ని చూడకుండా వారిలో దాగి ఉన్న శక్తిని వెలికి తీయడమే వారికి చేసే నిజమైన సేవ అని పేర్కొన్నారు.

సుద్దపల్లి గురుకులంలో శిక్షణ శిబిరం

డిచ్‌పల్లి, డిసెంబర్ 2 : మండలంలోని సుద్దపల్లి సాంఘిక సంక్షేమ గురు కుల పాఠశాలలో స్కూల్ గేమ్స్ అండర్-17 ఉమ్మడి జిల్లా బాలికల జట్లు శిక్షణ శిబిరాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ నళిని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి నాగమణి మాట్లాడుతూ.. ఈనెల 7 నుంచి 9 వరకు ఆర్మూర్‌లోని జడ్పీహెచ్ఎస్(బాలుర) క్రీడా మైదానంలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్ర మంలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి బొజ్జ మల్లేశ్‌గౌడ్, వైస్‌ప్రిన్సిపాల్ స్వప్న, జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మార్కంటి గంగామోహన్, జిల్లా బేస్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సొప్పరి వినోద్, వ్యాయామ ఉపాధ్యాయులు జ్యోత్స్న, శ్రీలత, సాఫ్ట్‌బాల్ అకాడమీ కోచ్‌లు మౌనిక, నరేశ్ పాల్గొన్నారు.

ఆర్టీసీ ఆర్ఎంగా జ్యోత్స్న బాధ్యతల స్వీకరణ

బాధ్యతలను స్వీకరిస్తున్న జ్యోత్స్న

ఖలీల్‌వాడి, డిసెంబర్ 2: ఆర్టీసీ రీజినల్ మేనే జర్‌గా టి.జ్యోత్స్న సోమవారం బాధ్య తలు స్వీకరించారు. అనంతరం కలెక్టరే ట్‌లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతును మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్ఎంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆమెకు ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛం అందిం చి శుభాకాంక్షలు తెలిపారు.

'ప్రజావాణి'కి 80 ఫిర్యాదులు

వినతులను స్వీకరిస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

కంఠేశ్వర్, డిసెంబర్ 2 : జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మంది రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్య క్రమానికి 80 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతుతో పాటు అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్, సహాయ కలెక్ట ర్(యూటీ) సంకేత్‌కుమార్, డీఆర్డీవో సాయాగౌడ్, ఆర్డీవో రాజేంద్రకుమార్, ఇన్‌చార్జి డీపీవో శ్రీనివాస్, ఏసీపీ రాజా వెంకట్‌రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమ ర్పించారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

హామీలను అమలుచేయకుంటే పోరాటం తప్పదు

సీపీఎం రాష్ట్ర కార్యవర్గ వర్గ సభ్యుడు పాలడుగు భాస్కర్

సమావేశంలో మాట్లాడుతున్న భాస్కర్

ఖలీల్‌వాడి, డిసెంబర్ 2: ఎన్నికల సందర్భంగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీ ప్రజ లకు ఇచ్చిన హామీలను అమ లుచేయకుంటే ప్రజాపో రాటం తప్పదని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ అన్నారు. హామీలను అమలుచేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫలమయ్యాయని, క్రమంగా ప్రజల్లో అసంతృప్తి పెరుగుతుందని తెలిపారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాల యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో విజయోత్సవ సభలను నిర్వహించుకుంటున్నదని, కానీ ప్రజలకు ఇచ్చిన హామీలు ఇంకా నెరవేర్చలేదన్నారు. ప్రజాపోరాటాలను అడ్డుకునేందుకు అక్రమ అరెస్టులు, నిర్బంధాలను ప్రయోగిస్తున్నారని ఆరోపించారు.సమావేశంలో సీపీఎం నాయ కులు రమ, రమేశ్‌బాబు, వెంకట్రాములు, నూర్జహాన్, శంకర్‌గౌడ్, వెంకటేశ్, గంగాధర్, నన్నేసాబ్, సుజాత, విఘ్నేష్ పాల్గొన్నారు.

సామాజిక న్యాయానికి కట్టుబడాలి

ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు నాంపల్లి

ఖలీల్‌వాడి, డిసెంబర్ 2 : సామాజిక న్యాయానికి కట్టుబడని వారు, కేవలం ఒకే వర్గానికి రిజర్వేషన్లు కావాలనే వారు అంబేద్కర్ వారసులు ఎలా అవుతా రని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు నాంపల్లి ప్రశ్నించారు. రాజ్యాంగంలో ఆర్టికల్ 341లో ఉప వర్గీకరణ చేయరాదని ఎక్కడా లేదని సుప్రీం కోర్టు స్పష్టంగా చెప్పిందని తెలిపారు. కానీ కొంతమంది 341 ఆర్టికల్‌కు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చిందని, సమ న్యాయం కోసం పోరాడుదామని మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. వారి దృష్టిలో సమ న్యాయమంటే కొందరే అనుభవించాలని కోరుకుంటున్నారని అన్నారు. వెనుకబడిన, అత్యంత వెనుకబడిన వారికి రాజ్యాంగ ఫలాలు దక్కాలన్నారు. సమావేశంలో నాయ కులు శ్రీనివాస్, పోశెట్టి, గణేశ్, రవి, సాయిలు, రాజయ్య పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా బోధన చేయాలి

ఖలీల్‌వాడి, డిసెంబర్ 2: రానున్న వార్షిక పరీక్షల నేపథ్యంలో ప్రణాళికాబద్ధంగా బోధన చేసి వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి రవి కుమార్ అధ్యాపకులను ఆదేశించారు. సోమవారం ఆయన ప్రభుత్వ బాలికల జూని యర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను, పరిసరాలను పరిశీ లించారు. అధ్యాపకుల బోధన తీరుపై విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా అధ్యాపకులు, సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ప్రాక్టికల్ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలని సూచించారు. చదువులో వెనుకబడిన విద్యా ర్థులను గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. కళాశాలలో లైబ్రరీ, కంప్యూ టర్, సైన్స్‌లాబ్‌ల నిర్వహణకు నిధులు సమకూర్చనున్నట్లు తెలిపారు. కళాశాలకు అల స్యంగా వచ్చిన వారిపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో ఇన్‌చార్జి ప్రిన్సి పాల్ ఫయీమొద్దీన్, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

నగరంలో నకిలీ నోటు కలకలం!

యువకుడి వద్ద స్వాధీనం చేసుకున్న నకిలీ నోటు

వినాయక్‌నగర్, డిసెంబర్ 2 : నగరంలో ఆదివారం రాత్రి రూ.200 నకిలీ నోటు కలకలం సృష్టించింది. ఓ పాన్‌షాపు నిర్వాహకుడు తనకు నకిలీ నోటు ఇచ్చినట్లు గుర్తించి వెంటనే సదరు యువకుడిని పట్టుకున్నాడు. స్థానిక రైల్వేస్టేషన్ వద్ద ఉన్న ఓ పాన్‌షాపులో నిర్వాహకుడు మజర్‌కు రూ.200 నోటు ఇచ్చి సిగరేట్ కొన్నారు. నోటును గమనించిన మజర్ అది నకిలీదిగా గుర్తించి, ఆ నోటు ఇచ్చిన యువకుడిని వన్‌టౌన్ పోలీసులకు అప్పగించాడు. దీంతో వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో రఘుపతి విచారించి అది నకిలీ నోటు కాదని నిర్ధారించారు. ఆ నోటు ఇచ్చిన యువకుడు జిల్లా కేంద్రంలోని ఓ కళాశాలలో డిగ్రీ చదువుతున్నాడని, ప్రాజెక్ట్ వర్క్ కోసం 200 రూపాయల నోటును కలర్ జిరాక్స్ తీయించినట్లు అంగీకరించినట్లు తెలిసింది. అయితే పాన్‌షాప్ నిర్వాహకుడికి ఇచ్చిన నోటు ఒక్కటి మాత్రమే కలర్ జిరాక్స్ తీయించారా లేకా ఇంకా ఉన్నాయా అనే కోణం విచారణ చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

మద్యం మత్తులో అంబులెన్స్ డ్రైవర్ హంగామా

మద్యం మత్తులో పట్టుబడిన అంబులెన్స్ డ్రైవర్

వినాయక్‌నగర్, డిసెంబర్ 2: జిల్లా కేంద్రంలో మద్యం మత్తులో ఓ ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్ హంగామా చేశాడు. అంబులెన్స్‌లో పేషెంట్ లేకుండానే సైరన్ మోగిస్తూ రోడ్డు పై ఇతర వాహనదారులను ఇబ్బందులకు గురిచేశాడు. సోమవారం సాయంత్రం ఓ అంబులెన్స్ సైరన్ మోగించు కుంటూ హైదరాబాద్ రోడ్డు గుండా వేగంగా వెళ్తుండ డాన్ని ట్రాఫిక్ పోలీసులు గమనించారు. హైదరాబాద్ రోడ్డులో సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేస్తున్న ట్రాఫిక్ సీఐ ప్రసాద్, ఎస్సై సంజీవ్ అంబులెన్స్ రావ డాన్ని గమనించి, ట్రాఫిక్ క్లియర్ చేయసాగారు. అప్పటికే వారి దగ్గరి వరకు వచ్చిన అంబులెన్స్‌ను గమనించగా అందులో పేషెంట్ లేకపోయినా డ్రైవర్ మహ్మద్ ఇసాక్ సైరన్ మోగించుకుంటు వెళ్లడాన్నిగుర్తించిన ట్రాఫిక్ అధి కారులు అంబులెన్స్‌ను అక్కడే నిలిపివేశారు. డ్రైవర్‌పై అనుమానం కలిగి బ్రీత్ అనలైజర్‌తో చెక్ చేయగా అతడు మద్యం తాగి ఉన్నట్లు నిర్ధారించారు. దీంతో డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొన్నారు. కేసు నమోదు చేసి,అంబులె న్స్‌ను సీజ్ చేశారు.

భార్య కాపురానికి రావడం లేదని ఆత్మహత్య

నవీపేట, డిసెంబర్2: భార్య కాపురానికి రావడం లేదని మనస్తా పానికి గురైన ఓ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కోస్లీ గ్రామంలో సోమవారం రాత్రి చోటుచేసుకొంది. ఏఎస్సై యాదగిరి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మెను గురి శివప్రసాద్(28) మేస్త్రీకి కోటగిరి మండలంలోని ఎత్తొండ గ్రామానికి చెందిన లావణ్యతో పదకొండేండ్ల క్రితం పెళ్లి అయ్యింది. వీరి దాంపత్య జీవితం కొన్నేండ్లు సాఫీగా సాగింది. వీరికి ఇద్దరు పిల్లలు జన్మించారు. గతేడాది నుంచి వీరి మధ్య మన స్పర్థలు రావడంతో భార్య లావణ్య పుట్టింటికి వెళ్లింది. తన ఇంటికి రావాలని పలు మార్లు కోరినా ఆమె రాలేదు. మనస్తాపానికి గురైన శివప్రసాద్ ఇంట్లో దూలానికి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్ప డ్డాడు. మృతుడి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై వివరించారు.

ఆగి ఉన్న హార్వెస్టర్‌ను ఢీకొట్టిన లారీ

నలుగురికి తీవ్రగాయాలు

ఆర్మూర్‌టౌన్, డిసెంబర్2: ఆర్మూర్ మండలంలోని చేపూర్ గ్రామ పరిధిలో 63వ నంబర్ జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి ఆగి ఉన్న ట్రాక్టర్‌పై ఉన్న హార్వెస్టర్‌ను వెనుక వచ్చిన లారీ ఢీకొట్టింది. పోలీసుల కథనం మేరకు.. చేపూర్ శివారులోని సాయిబాబా మందిరం సమీపంలో మూల మలుపు వద్ద హార్వెస్టర్‌ను తీసుకెళ్తున్న ట్రాక్టర్ నిలిచి ఉంది. కరీంనగర్ నుంచి అతి వేగంగా వస్తున్న లారీ హార్వెస్టర్‌తో నిలిచి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో హార్వెస్టర్ డ్రైవర్ జిత్ బసర్, విశాల్, హార్వెస్టర్ యజ మాని గంగారాం, లారీ డ్రైవర్ ఫెరోజ్ గాయపడ్డారు. జాతీయ రహదారిపై ట్రాఫిక్ స్తంభించింది. ఆర్మూర్ ఎస్‌హెచ్‌వో సత్యనా రాయణగౌడ్ ఘటన స్థలానికి చేరుకొని గాయపడి వారిని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

రోడ్డు పనులకు భూమిపూజ

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

నవీపేట,డిసెంబర్ 2: రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్న దని ఎమ్మెల్యే సుదర్శ న్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండ లంలోని సిరన్‌పల్లి, అబ్బాపూర్(బి) తండాలో ఫార్మేషన్ రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. కార్యక్ర మంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్‌బిన్ హందాన్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, బాబు, కిరణ్, డిప్యూటీ ఈఈలు బాల్‌రాం, రాజయ్య పాల్గొన్నారు.

పింఛన్ పెంచాలని ఎమ్మెల్యేకు వినతి

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దివ్యాంగుల పింఛన్‌ను నెలకు రూ. ఆరు వేలకు పెంచాలని కోరుతూ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డికి ఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధాన కార్యదర్శి యేశాల గంగాధర్ వినతి పత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యేను ఆయన స్వగ్రామం సిరన్‌పల్లిలో కలిసి విన్న వించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో దివ్యాంగుల సంఘం నాయకులు సాయమ్మ, రాకేశ్‌వర్మ, గోపురు సాయిలు, గోపాల్ యాదవ్, చింటూ తదితరులు ఉన్నారు.

బీర్ బాటిల్‌లో పురుగులు

ముప్కాల్, డిసెంబర్ 2: మండల కేంద్రంలోని ఓ వైన్స్‌షాపులో సోమవారం ఓ వ్యక్తి కొనుగోలు చేసిన బీరు సీసాలో పురుగులు వచ్చాయి. స్థానికుల కథనం మేరకు.. ఓవ్యక్తి బీరు కొనుగోలు చేసి మూత తెరిచి చూడగా అందులో పురుగులు కనిపించాయి. బీరు విక్ర యించిన షాపునకు వెళ్లి ప్రశ్నించగా మూత తెరిచిన తర్వాత తమకు సంబంధం లేదని చెప్పారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కమ్మర్‌పల్లిలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న సుంకెట రవి

మోర్తాడ్/బాల్కొండ, నవంబర్ 2: కమ్మర్‌పల్లి మండల కేంద్రంతో పాటు ఉప్లూర్, నాగాపూర్ గ్రామాల్లో పదిమందికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంకెట రవి రూ.2,54,500 విలులైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమ వారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు రవీందర్, శ్రీనివాస్, నిమ్మ రాజేంద్రప్రసాద్, పాషా, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. బాల్కొండ మండలంలో బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. పార్టీ నాయకులు సంజీవ్‌గౌడ్, మోహన్‌రెడ్డి, శ్రీనివాస్, విక్కీ, సతీశ్, రాజేశ్వర్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి విరాళాల సేకరణ

నవీపేట, డిసెంబర్ 2: మండలంలోని నాశేశ్వర్‌లో పాఠశాల అభివృద్ధికి విరాళాలు సేకరించాలని గ్రామ అభివృద్ధి కమిటీ నిర్ణయించింది. వీడీసీ రూ. 30వేలను సోమవారం అందజేసింది. గ్రామానికి చెందిన పలువురు తమకు తోచినంత విరాళాలు అందజేశారు. మొత్తం రూ. 1.80 లక్షల వరకు విరాళాలు సేకరించినట్లు తాజీ మాజీ సర్పంచ్ ద్యాగ సరిన్ తెలి పారు. 15 ఏండ్ల క్రితం నిర్మించిన పాఠశాల శిథిలావస్థకు చేరిందని అన్నారు. విరాళాలతో మరమ్మతు చేపడుతామని పేర్కొన్నారు. మాజీ ఉప సర్పంచ్ బాగాజీ లక్ష్మణ్, వీడీసీ సభ్యులు శ్యామ్, రాజు, రాజేందర్, రాకేశ్, గంగాధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లి ఉన్నత పాఠశాల 2001-02 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహిం చారు. 25 యేండ్ల తర్వాత స్నేహితులను కలుసుకోవడం ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. విద్యా బుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు.
– ఆర్మూర్‌టౌన్, డిసెంబర్2

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

రెంజల్ పీహెచ్‌సీలో రిజిస్టర్‌ను తనిఖీ చేస్తున్న జిల్లా ప్రోగ్రాం అధికారి రాజుగౌడ్

రెంజల్, డిసెంబర్2: పల్లె దవాఖానలో విధులపై నిర్ల క్ష్యంగా వ్యవహరించిన ఎంఎల్‌హెచ్‌పీ లక్ష్మీనారాయ ణపై ఏఏఎం జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాజుగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని తాడ్‌బిలోలి ఆరోగ్య ఉపకేంద్రాన్ని సోమ వారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పల్లెదవాఖా నలో డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు తప్పకుండా విధులు నిర్వ హించాలని ఆదేశించారు. అనంతరం రెంజల్ పీహెచ్‌సీని తనిఖీ చేశారు. ఆయన వెంట క్వాలిటీ కంట్రోల్ అధికారి రాము, ఆరోగ్య విస్తరణ అధికారులు కరిపె రవీందర్, శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

పాఠశాలకు కుర్చీల అందజేత

కుర్చీలు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

బాల్కొండ, డిసెంబర్2: మండలంలోని చిట్టాపూర్ జడ్పీహెచ్ఎస్ ఎస్సెస్సీ 2004-05 బ్యాచ్ విద్యార్థులు అదే పాఠ శాలకు కుర్చీలను సోమవారం అందజే శారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యుడు శ్రీనివాస్, నర్సారెడ్డి, రామిరెడ్డి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

ముప్కాల్, డిసెంబర్2: ఈ నెల 16,17,18 తేదీల్లో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేపట్టనున్న చలో ఢిల్లీ కార్య క్రమ కరపత్రాలను మండల కేంద్రంలో సోమవారం ఆవిష్కరించారు. కార్యక్ర మంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి దాసరి మూర్తి, మండల అధ్యక్షుడు గోపీ రాము, ముప్కాల్ మండల ఉపాధ్యక్షుడు బొంబాయి రాజు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను విడుదల చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం సభ్యులు

సంక్షిప్తంగా..

- **ఇంటిగ్రేటెడ్ కోర్స్ రివైస్డ్ టైంటేబుల్ విడుదల:** డిచ్‌పల్లి, డిసెంబర్ 2: తెలం గాణ యూనివర్సిటీ పరిధిలో పీజీ ఐదేండ్ల కోర్సు (ఏపీఈఐపీసీహెచ్) 5వ, 7వ, 9వ సెమిస్టర్ రెగ్యులర్ ఎగ్జామ్, ఐఎంబీఏ ఐదవ సెమిస్టర్ రెగ్యులర్ ఎగ్జామ్స్ ఈ నెల 17 నుంచి 23 వరకు నిర్వహిస్తారని పరీక్షల నియంత్రణ అధికారిణి అరుణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరా లకు వర్సిటీ వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు పేర్కొన్నారు.
- **ఉపాధ్యాయ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం:** ఇందల్వాయి , డిసెంబర్ 2 : ఇందల్వాయి కేజీబీవీలో సోషల్ సబ్జెక్టు బోధించడానికి తాత్కాలిక పద్ధ తిన బోధించడానికి (నాలుగు నెలల కోసం) మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్ వర్ష సోమవారం ఒక ప్రక టనలో తెలిపారు. ఎమ్మెస్సీ బీఈడీతోపాటు రెండేండ్లు బోధన అనుభవం ఉండాలని పేర్కొన్నారు. వేతనం నెలకు రూ.18 వేలు ఉంటుందని తెలిపా రు. ఈ నెల 5న సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొన్నారు.

కోటగిరి కేజీబీవీలో..: కోటగిరి(పొతంగల్), డిసెంబర్ 2 : కోటగిరి కేజీబీ వీలో సోషల్ సబ్జెక్టును బోధించడానికి (తాత్కాలిక పద్ధతి) అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రత్యేకాధికారిణి సవితా రాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు ఇంగ్లిష్ మీడి యంలో బోధించాల్సి ఉంటుందని తెలిపారు. డిగ్రీ, బీఈడీ చేసిన వారు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు పాఠశాలలో సంప్రదించాలని సూచించారు.

మోర్తాడ్‌లో.. మోర్తాడ్/నవీపేట/మాక్లూర్, నవంబర్ 2: మోర్తాడ్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో గెస్ట్ ఫ్యాకల్టీ నర్సింగ్ టీచర్ పోస్టుకు దర ఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కేజీబీవీ ప్రత్యేకాధికారిణి స్వప్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థినులకు నాలుగు నెలలపాటు నర్సింగ్ పాఠాలు బోధించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. బీఎస్సీ నర్సింగ్ విద్యా ర్హత ఉన్న మహిళలు ఈనెల 5వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

మోకన్‌పల్లి కేజీబీవీలో..

నవీపేట మండలం మోకన్‌పల్లి కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో తాత్కాలిక పద్ధతిన పనిచేసేందుకు ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకోవా లని పాఠశాల ప్రత్యేక అధికారిణి కవిత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నాలుగు పోస్టులు ఖాళీగా ఉన్నాయని, నాలుగు నెలలపాటు మాత్రమే ఉపా ధ్యాయులు పనిచేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈనెల 5వ తేదీ సాయంత్రం లోగా విద్యార్హత సర్టిఫికెట్లతో పాఠశాలలో హాజరు కావాలని సూచించారు.

మాక్లూర్ కేజీబీవీలో ..

మాక్లూర్ కేజీబీవీలో ఆంగ్ల ఉపాధ్యాయురాలిగా తాత్కాలిక పద్ధతిన పనిచే సేందుకు ఆసక్తి ఉన్న మహిళలు దరఖాస్తు చేసుకోవాలని ప్రత్యేకాధికారిణి స్రవంతి ఒక ప్రకటనలో తెలిపారు. ఆంగ్లంలో బీఈడీ చేసిన వారు అర్హులని తెలిపారు. నెల 5వ తేదీ వరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచిం చారు. డే వాచ్‌మన్ పోస్టు ఖాళీగా ఉందని, 10వ తరగతి పాసైన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు.

- **ఆలయ నిర్మాణానికి విరాళాలు :** సుభాష్‌నగర్, డిసెంబర్ 2: జిల్లా కేంద్రంలోని పురాతన హమల్‌వాడీ సాయిబాబా, సంతోషిమాత ఆలయాల నిర్మాణానికి సోమవారం భక్తులు విరాళాలను అందజేశారు. వి. జనార్దన్ గుప్తా రూ. 51,116, తొడుపునూరి స్వరూప వెంటేశం రూ. 11,116, పాత ప్రకాశ్‌గుప్తా రూ. 11,116, కూర జగదీశ్వర్‌గుప్తా రూ. 11వేలు, వంజరి సాయిరాం రూ. 11,116 ఆలయ కమిటీ అధ్యక్షుడు పటేవార్ శ్రీని వాస్‌కు అందజేశారు.
- **ఇసుక లారీ సీజ్:** వినాయక్‌నగర్, డిసెంబర్ 2: ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న లారీని పోలీసులు సీజ్ చేశారు. బోధన్ ప్రాంతం నుంచి నిజామాబాద్ బైపాస్ రోడ్డు మీదుగా ఇసుకను తరలిస్తున్న లారీని రూరల్ పోలీసులు సోమవారం పట్టుకున్నారు. ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తుండడంతో వాహనాన్ని సీజ్ చేసి, పోలీసు స్టేషన్‌కు తరలించారు. లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచా రణ చేపట్టారు.
- **మధ్యాహ్న భోజ